మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్తు

- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వేణు
- కాతేరులో రచ్చబండ

రాజమహేంద్రవరం రూరల్: మీ సంతకం మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, కోటి సంతకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కాతేరులోని గణపతి నగర్‌లో శనివారం పార్టీ జిల్లా కోశాధికారి యెజ్జు శ్రీనివాస్, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు ఆచంట కల్యాణ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారన్నారు. వాటిని ప్రైవేటుపరం చేసేందుకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. దీని వల్ల పేద విద్యార్థులకు వైద్య దూరమవుతుందన్నారు. మెడికల్ కళాశాలలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు డాక్టర్లవుతారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.

విద్య, వైద్యానికి గ్రహణం

మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని భ్రష్టుపట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో పెట్టిన కారణంగా ఆ సేవలు నిలిచిపోయాయన్నారు. సూపర్ సిక్స్ సూపర్ ఫట్ అయ్యిందన్నారు. గ్రామాల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మద్యం, ఇసుకపై వచ్చే ఆదాయంపై దృష్టి పెడుతున్నారే తప్ప.. ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకుడు నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమన్నారు. మెడికల్ కళాశాలల పీపీపీని వ్యతిరేకించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వ మెడలు వంచుదామన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అంగాడి సత్యప్రియ, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు విజయసారథి, జిల్లా ఉపాధ్యక్షుడు బొప్పన సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శివ, హితకారిణి సమాజం మాజీ డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, మాజీ సర్పంచ్ అత్తిలి భీమశంకరం, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, షట్టర్ బాషా, చింతపర్తి రాంబాబు, రుఖియా సయ్యద్, కాతేరు గ్రామ నాయకులు కొత్తపల్లి నాగేశ్వరరావు, పెనుమాక సునీల్, మద్దా దుర్గారావు, మానుకొండ వెంకటరావు, అరిగెల హరీష్, కొల్లి నాని, దేవమాత, వీణం శ్రీదేవి, షేక్ రేష్మ, చీకట్ల రంజిత్, చీకట్ల కిరణ్, కాగిత అశోక్, సూర్య, కానేటి నాని, పుల్లయ్య, పుట్టా నాగేశ్వరరావు, నక్కా ధనరాజ్, రొంగలి వెంకటేష్, చింతపర్తి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ కాతేరులో సంతకాలు చేస్తున్న మహిళలు, చిత్రంలో మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు



రాజమహేంద్రవరంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ భరత్ రామ్

క్లుప్తంగా

వైఎస్ నరసింహారావుకు నివాళి



వైఎస్ నరసింహారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న సమితి సభ్యులు

సీటీఆర్ఐ: నగర వైభవాన్ని ప్రజలకు అందించిన మార్గదర్శి వైఎస్ నరసింహారావు అని ఆంధ్రకేసరి యువజన సమితి అధ్యక్షుడు భాస్కర రామ్ అన్నారు. ఆ సమితి వ్యవస్థాపకుడు వైఎస్ నరసింహారావు జయంతి సందర్భంగా శనివారం ఆంధ్ర కేసరి రోటరీ హాల్లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కరరామ్ మాట్లాడుతూ నరసింహారావు జీవితం భావితరాలకు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జెమ్మి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ సుంకాల పెంపుపై మోదీ మౌనం వీడాలి



సీపీఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన పుస్తకాన్ని విడుదల చేస్తున్న ఉమా మహేశ్వరరావు

ప్రకాశం నగర్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకల పెంపుపై ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడం దేశానికి ప్రమాదకరమని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక శ్యామలా సెంటర్‌లోని సీపీఎం కార్యాలయంలో భారత్‌పై ట్రంప్ సుంకాల యుద్ధం అనే పేరుతో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన పుస్తకాన్ని ఉమామహేశ్వరరావు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ భారత్ అమెరికాకు ఎగుమతి చేసే వాటిపై సుంకాలు తక్కువగా ఉన్నాయని, మనం దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు అమెరికా పెద్ద మొత్తాదులో విధిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసే పరిస్థితి తీసుకొచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రతిఘటించాలని లేని పక్షంలో దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించుకునేందుకు సీపీఎం వామపక్షాలు కలిసి ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.పవన్, జువ్వల రాంబాబు, జిల్లా కమిటీ సభ్యుడు బి.పూర్ణిమరాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు సత్కారం



డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను సత్కరించి, జ్ఞాపిక అందజేస్తున్న హరిబాబు

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ ఇన్‌చార్జి, విజయ భారతి చెస్ట్ ఇన్‌స్టిట్యూట్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను శనివారం మాతృ స్వరూపిణి సేవా సంస్థ ఆధ్వర్యంలో అజ్జరపు హరిబాబు, సభ్యులు సత్కరించారు. వారందరూ శనివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సేవాతత్పరత స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఆయనకు జ్ఞాపికను అందించి అభినందించారు. కార్యక్రమంలో విజయ భారతి చెస్ట్ ఇన్‌స్టిట్యూట్ జనరల్ మేనేజర్ పెండ్యాల కోదండ రామయ్య, మాతృ స్వరూపిణి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

గిరజాల బాబు పరామర్శ



త్యాగరాజును పరామర్శిస్తున్న గిరజాల బాబు

రాజమహేంద్రవరం రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి, శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బొమ్మూరుకు చెందిన వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి యెనుముల త్యాగరాజును శనివారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు) పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దాల అను, ఎలుగొండ లక్ష్మి(చెల్లాయమ్మ), పున్నమిరాజు వీర్రాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సమష్టి బాధ్యత

కంబాలచెరువు: స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన గాలిని పెంపొందించేందుకు కట్టుబడి ఉండాలన్నారు. నెలలో ప్రతి రెండు, నాలుగో శుక్రవారం వెహికల్ ఫ్రీ డేగా కళాశాలలో పాటిస్తున్నామన్నారు. అనంతరం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు కలిసి కళాశాల ప్రాంగణం నుంచి సెంట్రల్ జైలు వరకు స్వచ్ఛత వాక్ నిర్వహించారు.

పీపీపీ విధానాన్ని ఉపసంహరించాలి

- ప్రజలను మోసం చేసిన కూటమి
- రచ్చబండలో మాజీ ఎంపీ భరత్ రామ్

రాజమహేంద్రవరం సిటీ: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని (పీపీపీ విధానం) కూటమి ఉపసంహరించుకోవాలని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సిటీ అధ్యక్షుడు మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. అప్పటి వరకూ కూటమి ప్రభుత్వంపై ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం 29వ డివిజన్ భారత బొమ్మల వద్ద 28, 29, 30 డివిజన్లకు సంబంధించి రచ్చబండ నిర్వహించారు. జగనన్న ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు.

ప్రజల్లో చైతన్యం

మాజీ ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలను నమ్మి, వారికి ఓట్లేసి మోసపోయామని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. ఇప్పుడు సేకరించిన సంతకాలను గవర్నర్‌కు పంపి పీపీపీ విధానాన్ని ఉపసంహరించుకునేలా పోరాటం చేస్తామన్నారు. జగనన్న సంక్షేమ పథకాలను కూటమి పాలకులు తుంగలో తొక్కారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం, రైతు భరోసా, పింఛన్ల కోసం ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ప్రజలకు అండగా నిలబడి పోరాటం చేస్తామని, జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నగరంలోని 28, 29, 30 డివిజన్లకు కార్పొరేటర్ అభ్యర్థులుగా బిల్డర్ చిన్నా, సేపేని మునీశ్వరరావు, కాటం రజనీకాంత్‌లను ప్రకటించారు.



మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేస్తున్న యువతులు, చిత్రంలో భరత్

చంద్రబాబు తీరు దారుణం

మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ పేదలకు వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు జగన్ తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు డబ్బున్న వాళ్లకు దోచి పెడుతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పేద వర్గాలకు విద్య, వైద్యం, పింఛన్లు అమల్లోకి తెచ్చారన్నారు. ఆయన బాటలో నడుస్తూ జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తీసుకువస్తే.. చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, గుర్రం గౌతమ్, కానుబోయిన సాగర్, పోలు విజయలక్ష్మి, దాసి వెంకటరావు, సంకిస భవానీ ప్రియ, తిరగటి దుర్గ, గణేష్, మార్గాని సురేష్, అనంతలక్ష్మి, కృష్ణవేణి, అనురాధ, రేగుళ్ల నాని, రొక్కం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కాతేరు గ్రామ కమిటీ ఎన్నిక



వైఎస్సార్ సీపీ కాతేరు గ్రామ కమిటీ సభ్యులతో మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్: కాతేరు గణపతి నగర్‌లో శనివారం జరిగిన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం అనంతరం వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ, అనుబంధ విభాగాల కమిటీలను వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రకటించారు. గ్రామకమిటీ అధ్యక్షుడిగా ఆచంట కల్యాణ్, ప్రధాన కార్యదర్శులుగా చీకట్ల రంజిత్, పోసిపో రత్నరాజు, వేముల దుర్గారావు, అత్తిలి శ్రీను, కార్యదర్శులుగా గోడె ప్రసాద్, ఇనపాల రాజు, తాడి ఆనంద్, ఇనపాల కృష్ణంరాజు, కార్యవర్గ సభ్యులుగా కప్పల సూర్యకుమారి, షేక్ మున్నీషా, బోనె శ్రీను, కంకిపాటి నాగేశ్వరరావు, పితాని దుర్గ, పెండ్యాల నాగేశ్వరరావు, కొమంది దుర్గారావును నియమించారు. అనుబంధ విభాగాల అధ్యక్షులుగా ఈతకోట ప్రదీప్ (యువజన విభాగం), వై.దేవమాత (మహిళా విభాగం), ఆచంట రవి(రైతు విభాగం), మహ్మద్ రేష్మ (విద్యార్థి విభాగం), కంద్రోతు సాయి(సోషల్ మీడియా), పుట్టా నాగేశ్వరరావు (బీసీ సెల్), కానేటి నాని(ఎస్సీసెల్)లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులందరినీ అభినందించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు నక్కా శ్రీనగేష్, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, జిల్లా కోశాధికారి యెజ్జు శ్రీనివాస్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తూర్పు కాపులకు వైఎస్సార్ సీపీ ప్రాధాన్యం

రాజమహేంద్రవరం సిటీ: తూర్పు కాపులకు వైఎస్సార్ సీపీ అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిందని వైఎస్సార్ సీపీ కార్పొరేషన్ కన్వీనర్ మజ్జి అప్పారావు అన్నారు. ఆయన శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లిక్కర్ సిండికేట్ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు తూర్పు కాపు సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకుని తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గతంలో తూర్పు కాపు నాయకులైన ఇయ్యపు కూర్మారావు, రుంకాని వెంకటేశ్వరరావు తదితరులను తెలుగుదేశం పార్టీ వాడుకొని, వారికి ఏవిధమైన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తూర్పు కాపులను గుర్తించి 2004 , 2009ల్లో పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించారన్నారు. ఆ సమయంలో మజ్జి రాంబాబు రాజకీయాల్లోనే లేరన్నారు. 2014లో తూర్పు కాపులకు సీటు కేటాయిస్తే వారిని ఓడించేందుకు టీడీపీ నాయకులు కృషి చేశారన్నారు. రుడా చైర్మన్ పదవిని మార్గాని భరత్ రామ్ తూర్పు కాపు సామాజికవర్గానికి చెందిన రౌతు సూర్యప్రకాశరావుకు కేటాయించారన్నారు. తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబుకు చెందిన అక్టోబర్ 14 నుంచి 16వ తేదీ వరకు కాల్ డేటాను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు సప్పా ఆది నారాయణ, రొక్కం త్రినాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యామ్, సిటీ సెక్రటరీ అజ్జవరపు శ్రీను, చంద్రమోహన్, నందం స్వామి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మజ్జి అప్పారావు

పచ్చదనం పెంపునకు కృషి చేయాలి

కడియం: పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వి.శాంతామణి అన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ మాసం థీమ్ 'క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం'ను శనివారం కడియంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాంతామణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి, సంరక్షించాల్సిన ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు మొక్కలు నాటారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను సందర్శించి, సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఎంపీడీవో కె.రమేష్, తహసీల్దార్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



కడియంలో మొక్క నాటుతున్న జిల్లా పంచాయతీ అధికారి శాంతామణి తదితరులు

సురక్షిత దీపావళి జరుపుకొందాం



దీపావళిపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కంబాలచెరువు: దీపావళి సందర్భంగా శనివారం శ్రీచైతన్య స్కూల్లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్య హాజరయ్యారు. స్కూల్ రీజినల్ ఇన్‌చార్జి ఉదయ శంకర్ మాట్లాడుతూ దీపావళిని సురక్షితంగా, పర్యావరణహితంగా జరుపుకోవడం ఎంతో అవసరమన్నారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బొమ్మూరు ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథం, సబ్ ఇన్‌స్పెక్టర్ మురళి, స్కూల్ ప్రిన్సిపాల్ సీహెచ్ సౌజన్య, లక్ష్మీ సౌజన్య పాల్గొన్నారు.

గోశాలకు పుంగనూరు ఆవు బహూకరణ



ఆవును అందజేస్తున్న సుంకర సత్యనారాయణ, చిత్రంలో గిరజాల బాబు

కడియం: కడియం శివాలయం ప్రాంగణంలోని భ్రమరాంబికా మల్లేశ్వరస్వామి గోశాలకు కొవ్వూరు మండలం కాపవరం గ్రామ సర్పంచ్ సుంకర సత్యనారాయణ శనివారం పుంగనూరి ఆవును బహూకరించారు. గోసంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గిరజాల బాబు చేతుల మీదుగా ఆవును అందజేశారు. కార్యక్రమంలో గోశాల కమిటీ సభ్యులు కుసునూరు బాబులు, పున్నమిరాజు వీర్రాజు పాల్గొన్నారు.

మంచి అలవాట్లతో లక్ష్య సాధన

కంబాలచెరువు: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మంచి అలవాట్లతో లక్ష్య సాధన వైపు పయనించాలని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. జిల్లాలోని ఉన్నత పాఠశాల విద్యార్థులతో శనివారం జూమ్ మీట్‌లో మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఏకాగ్రతను పెంచుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలన్నారు. రామకృష్ణ మిషన్ స్వామీజీ మాట్లాడుతూ యువతే కాకుండా విద్యార్థులు కూడా నేడు మొబైల్ ఫోన్లకు బానిసలై, విలువైన కాలాన్ని వృథా చేసుకుంటున్నారన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి, రామకృష్ణ మిషన్ స్వామీజీలు ఇచ్చిన సూచనలను తప్పకుండా పాటించాలని డీఈవో కె.వాసుదేవరావు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ స్కూల్ హెచ్ఎం ఎస్.రవికుమార్, ఉపాధ్యాయులు లావేటి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న డీఐ దిలీప్ కుమార్, విద్యార్థులు

విద్యార్థులకు వర్క్‌షాప్

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ ఇన్ యాంటెన్నా, వీఎల్ఎస్ఐ/క్వాంటం కంప్యూటింగ్, సెన్సార్ నెట్‌వర్క్అండ్ మెకాట్రానిక్స్‌పై నూతన పరిజ్ఞాన వర్క్‌షాప్ సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎ.మురళి మాట్లాడుతూ ఈ వర్క్‌షాపు ద్వారా విద్యార్థులకు సాంకేతికపై అవగాహన పెరుగుతుందన్నారు. ఆదిత్య విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్లు పాలేపు నారాయణరావు, జీఏ అరుణ్ కుమార్, జి.సత్తిబాబు అవగాహన కల్పించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్

దోచుకునేందుకే పీపీపీ మోడల్

- ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం
- వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణం
- కోటి సంతకాల సేకరణకు అపూర్వ స్పందన
- అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

అనపర్తి: రాష్ట్రంలోని వనరులను దోచుకోవడానికే కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతిని తీసుకువస్తోందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం లక్ష్మీనరసాపురం రచ్చబండ, కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సంపద సృష్టిస్తానంటూ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు.. అన్ని రంగాల ప్రైవేటీకరణతో ప్రజలను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు కనీస అవసరాలైన విద్య, వైద్య రంగాల్లో పీపీపీ అంటూ అన్నింటిని ప్రైవేటు పరం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, దానికి నిరసనగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ అనపర్తి మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), గ్రామ సర్పంచ్ దాట్ల కిరణ్ రాజు, ఎంపీటీసీ సభ్యులు సురకాసుల శివ, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాసు, పంచాయతీ వార్డు సభ్యులు చిట్టేటి సత్యనారాయణ, చంద్రగిరి వెంకటరమణ, కాటిపాము వెంకటలక్ష్మి, చిట్టేటి గణపతి రామారావు పాల్గొన్నారు.



లక్ష్మీనరసాపురంలో సంతకం చేస్తున్న గ్రామస్తుడు, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తదితరులు

విద్యార్థుల ఆటోను ఢీకొన్న కారు



ఆటోను పరిశీలిస్తున్న పోలీసు అధికారి

రాజానగరం: జాతీయ రహదారిపై బ్రిడ్జి కౌంటీ ఎదురుగా శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌తో పాటు పది మంది స్కూల్ విద్యార్థులు గాయపడ్డారు. దివాన్ చెరువు వైపు నుంచి స్కూల్ విద్యార్థులతో వస్తున్న ఆటో చక్రద్వారబంధం వెళ్లేందుకు బ్రిడ్జి కౌంటీ వద్ద యూటర్న్ తీసుకుంటోంది. అదే సమయంలో జీఎస్ఎల్ వైద్య కళాశాల నుంచి వస్తున్న కారు..ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కుక్కల శ్రీనుతో పాటు దానిలో ఉన్న పది మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. స్థానిక సీఐ వీరయ్య గౌడ్ తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని రక్షక్ వాహనంలో జీఎస్ఎల్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. కేసును రాజానగరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.